

హుజూరాబాద్‌టౌన్: మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక



హుజూరాబాద్ టౌన్: వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వాకర్స్

# మహాత్ముడి జీవితం ఆదర్శనీయం

- సీనియర్ సివిల్ జడ్జి డీవీ నాగేశ్వర్‌రావు, జైలర్ గణేశ్
- ఊరూరా ఘనంగా గాంధీ జయంతి

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్2: మహాత్ముడి జీవితం ఆదర్శనీయమని, ఆయన అడుగుజాడల్లో నడవాలని సీనియర్ సివిల్ జడ్జి డీవీ నాగేశ్వర్‌రావు, జైలర్ గణేశ్ అన్నారు. హుజూరాబాద్ సబ్‌జైలులో గాంధీ చిత్రపటానికి సీనియర్ సివిల్ జడ్జి డీవీ నాగేశ్వర్‌రావు, జైలర్ గణేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఖైదీల సత్ప్రవర్తన దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్‌జైలులోని వారికి జ్ఞానోదయం కలిగేలా అవగాహన కల్పించారు. కోర్టు ముందు పరిసరాల శుభ్రతలో భాగంగా రోడ్లు ఊడ్చి చెత్తను తొలగించారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటాలకు తహసీల్దార్ కె విజయ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో టౌన్‌సీఐ బి రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. జమ్మికుంట రోడ్డులోని కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం ఎదుట ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యసంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. వాకర్స్ అసోసియేషన్, ఆర్‌ఎంపీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. పలు గురుకుల పాఠశాలల్లో, కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఏసీపీ ఎల్ జీవన్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణశాఖ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్య వైశ్య సంఘం నాయకులు గర్రెపల్లి శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, చందాగాంధీ, వీరన్న, విజయ్‌కుమార్, ప్రభాకర్, శ్రీకాంత్, పున్నం చందర్ పాల్గొన్నారు.

వీణవంక, అక్టోబర్ 2: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, కొండపాక, చల్లూరు, మామిడాలపల్లి, బేతిగల్, ఘన్ముక్ల, హిమ్మత్‌నగర్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ముసిపట్ల రేణుకాతిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాలసాదవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, వీణవంక, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి రామిడి శ్రీనివాస్, సభ్యులు అల్లెంకి సాంబమూర్తి, నాగన్న, క్రిష్ణమూర్తి, సుధాకర్, శేఖర్, రమేశ్, నాగరాజు, విశ్వంబర్, గిరిబాబు, శ్రీనివాస్, రాంబాబు, పున్నం పాల్గొన్నారు.

ఇల్లందకుంట అక్టోబర్ 2: మండలంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం, రాచపల్లి, వృద్ధాశ్రమంలో గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పావని వెంకటేశ్, తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ శశి, రచపలిల్లో సర్పంచ్ ఆదిలక్ష్మి, ఇల్లందకుంట వృద్ధాశ్రమంలో ఆదిరెడ్డి గాంధీజీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఎంపీటీసీ ఎక్కటి సంజీవరెడ్డి, విజయకుమార్, ఎంపీడీవో శంకర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు లాల్‌మహ్మద్, వార్డు సభ్యులు నగేష్‌గుప్తా, రంగారెడ్డి, రమేశ్, శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు బీరయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



వీణవంకలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న వైశ్య స ంఘం నాయకులు



ఇల్లందకుంట ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ పావనివెంకటేశ్

## డైరెక్టర్‌ను సన్మానించిన 'టీఆర్వీకేఎస్'



డైరెక్టర్‌ను సన్మానిస్తున్న టీఆర్వీకేఎస్ నాయకులు

ముకరంపుర, అక్టోబర్ 2: కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో నూతన సమావేశ మందిరం ప్రారంభోత్సవానికి హాజరైన ఎన్పీడీసీఎల్ డైరెక్టర్(ఆపరేషన్) మోహన్‌రెడ్డిని సోమవారం టీఆర్వీకేఎస్ ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రీజినల్ అధ్యక్షుడు ఎండీ నజీబ్, కార్యదర్శి ఎస్ మునీందర్, ఏ ప్రకాశ్, తిరుపతి, గణేశ్, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, అక్టోబర్ 2: నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నందున మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తిరుమల్‌నగర్, కట్టరాంపూర్, కోతిరాంపూర్, భవానీనగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-2 ఏడీఈ సుధీర్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- డీఈవో జనార్దన్‌రావు

కొత్తపల్లి, అక్టోబర్ 2: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలను సులువుగా అధిరోహిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య(ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ -17 బాల బాలికల ఖోఖో పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. స్నేహ సంబంధాలను పెంపొందించడంతో పాటు కష్టపడేతత్వం, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. జిల్లా క్రీడాకారులు పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ కీర్తిని ఇనుమడింప జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాశాఖాధికారి కీర్తి రాజవీరు, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి పి శ్రీనివాస్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎండీ యూనిస్‌పాషా, వ్యాయామ ఉపాధ్యాయులు రాజిరెడ్డి, శంకరయ్య, సొల్లు సారయ్య, వెంకటరెడ్డి, సూర్య ప్రకాశ్, శ్రీలత, కట్ట సంతోశ్, బిట్ర శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాంబాబు, ప్రేమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు

## బీరన్న ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన



బీరన్న కులస్తులతో మాట్లాడుతున్న శాసన మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

ఇల్లందకుంట అక్టోబర్ 2: మండల కేంద్రంలో బీరప్ప నూతన ఆలయ నిర్మాణానికి సోమవారం శాసన మండలి పాడి కౌశిక్‌రెడ్డి స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీరప్ప ఆలయానికి గతంలో రూ.15లక్షలను మంజూరు చేశామని, మరో రూ.15 లక్షలను మంజూరు చేస్తాన్నారు. తెలంగాణ ప్రభుత్వ కులసంఘాల ఆలయ నిర్మాణానికి సీఎం కేసీఆర్ నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఆలయ నిర్మాణానికి కుర్మ కులస్తులందరూ కలిసి పని చేసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ కందాల కొమురెల్లి, ఎంపీటీసీ విజయకుమార్, మాజీ ఎంపీటీసీ రాంస్వర్‌న్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కందాల విక్రమ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు రవీందర్, రాంరెడ్డి, కుర్మ కులస్తులు ఉన్నారు.

## త్వరలోనే హత్య మిస్టరీని ఛేదిస్తాం

- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ డీసీపీ

శంకరపట్నం, అక్టోబర్ 2: పూర్తి ఆధారాలతో త్వరలోనే మహిళా హత్య కేసు మిస్టరీని ఛేదిస్తామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన ప్రమీల ఆదివారం మండలంలోని తాడికల్ శివాలయంలో హత్యకు గురైంది. పూజారితో తాయెత్తు కట్టిస్తానని నమ్మించి తీసుకొచ్చిన ఆటోడ్రైవర్ మహిళ తండ్రి చూస్తుండగానే హత్య చేసి నగలతో పారిపోయాడు. హత్య మిస్టరీని ఛేదించే క్రమంలో సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఏసీపీ జీవన్‌రెడ్డి నేతృత్వంలో సీఐ సంతోశ్‌కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డి కేశవపట్నం నుంచి కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి వెంట సీసీ ఫుటేజీలను జల్లెడపట్టారు. మానకొండూర్‌లో ఆటోడ్రైవర్ ఆనవాళ్లు గుర్తించినట్లు తెలిసింది. మరికొంత సమాచారం కొరకు మంగళవారం కరీంనగర్‌లో కూడా ఫుటేజీలను పరిశీలించనున్నారు. కాగా కరీంనగర్ అడిషనల్ డీసీపీ (ఎల్‌అండ్ వో) లక్ష్మీనారాయణ సోమవారం రాత్రి ప్రమీల హత్య జరిగిన శివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఏసీపీ జీవన్‌రెడ్డితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఏసీపీని కేసు పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. సీసీఎస్, తదితర టీంలకు పలు సూచనలు జారీ చేశారు. హంతకుడిని త్వరగా పట్టుకుని కేసును ఛేదించాలని చెప్పారు. ఇక్కడ ఎస్ఐపీ లక్ష్మారెడ్డి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పత్తి రైతులు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

- ఆ తర్వాతే పత్తి కొనుగోలు
- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

కరీంనగర్ రూరల్: ఆక్టోబర్ 2: పత్తి రైతులు అధార్ అప్‌డేట్ చేసుకున్న తరువాతనే సీసీఐ పత్తి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉత్తర్వులు జారీ చేశారు. 2023-24 సీజన్‌కు క్వింటాలు పత్తి మద్దతు ధరను భారత ప్రభుత్వం రూ.7,020గా ప్రకటించిందని పేర్కొన్నారు. భారత ప్రభుత్వ పత్తి సంస్థ సీసీఐ ద్వారా కనీస మద్దతు ధర పొందాలంటే పత్తి రైతు ఖచ్చితంగా ఆధార్ నంబర్ కలిగి ఉండాలని, వేలి ముద్ర విధానం ద్వారా ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. లేదంటే పత్తి పంటను కొనుగోలు చేయరని, తిరస్కరిస్తారని వివరించారు. పత్తి కొనుగోలు ప్రక్రియ ముగిసిన అనంతరం ఆధార్ అనుసంధానించిన బ్యాంక్ ఖాతాలో మాత్రమే డబ్బు జమ చేస్తారని చెప్పారు. బ్యాంకు ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేసినట్లు ముందస్తుగా నిర్ధారణ చేసుకోవాలని రైతులకు ఒక ప్రకటనలో కలెక్టర్ సూచించారు.

## 'ఎల్ఐసీ' ఆత్మీయ స్నేహ సమ్మేళనం

విద్యానగర్, అక్టోబర్ 2: ఎల్ఐసీలో ఇన్సూరెన్స్ వర్కర్స్ ఆర్గనైజేషన్ యూనియన్ ఏర్పాటై 30 ఏండ్లు అయిన సందర్భంగా బడ్జెట్ హోటల్‌లో సోమవారం ఆత్మీయ స్నేహ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్వి ప్రసాద్‌రావు, యూనియన్ అఖిల భారత అధ్యక్ష, కార్యదర్శులు ఎంఏ బాపట్, అతుల్ దేశపాండే తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. 30 ఏండ్ల కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఎల్ఐసీ అభివృద్ధికి కృషి చేస్తూనే, ఉద్యోగుల సంక్షేమానికి కూడా కృషి చేస్తున్నదని యూనియన్‌ను అభినందించారు. జాతీయ భావజాలంతో యూనియన్ పనినే పరమావధిగా భావిస్తుందన్నారు. సంస్థలో వస్తున్న అనేక మార్పుల గురించి భవిష్యత్ కార్యాచరణ గురించి ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇటీవల రిటైర్ అయిన యూనియన్ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కే రఘువీర్‌రెడ్డి, మాడిశెట్టి గోపాల్, యూనియన్ ప్రతినిధులు సూరి కుమార్, శివ శంకర్, మనోజ్ జోషి, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల ఎల్ఐసీ యూనియన్ ప్రతినిధులు, మచిలీపట్నం, వరంగల్, హైదరాబాద్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.